**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేది : 7 నవంబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రాష్ట్రంలో అనుమతి లేని అక్రమ ఆక్వా చెరువుల మూసివేతకు తక్షణ చర్యలు చేపట్టాలని, జివో 32 ను ఉపసంహరించాలని కోరుతూ...**

కోస్తా ప్రాంతంలో ప్రధానంగా ఉభయగోదావరి, కృష్ణా, నెల్లూరు తదితర జిల్లాల్లో అక్రమ ఆక్వా చెరువుల మూలంగా పర్యావరణానికి తీవ్ర హాని కలగడమే కాక ఆయా గ్రామాల్లో ప్రజలకు త్రాగడానికి మంచినీరు కూడా లభించని దుస్థితి నెలకొన్న విషయం మీకు తెలుసు. ఆక్వాకల్చర్ క్రమబద్ధీకరణకు కొన్ని నిబంధనలు విధిస్తూ 2013 లో జివో నెం.7, 2015లో అలాగే జివో నెం.15, 2016లో జివో నెం.48లను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. అయినా ఆక్వా సాగు – ముఖ్యంగా అక్రమ రొయ్యల చెరువులు పెరిగిపోతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనుమతి లేని చెరువులకు అనుమతులు పొందడానికి దరఖాస్తు గడువును 2018 మార్చి 31 వరకు పొడిగిస్తూ జివో 32 (తేది 25.10.2017)ను జారీ చేసింది. ఇది నిబంధనలను అతిక్రమించడానికి అవకాశం ఇవ్వడమే అవుతుంది.

ఆక్వాపై తమ ప్రభుత్వమే నియమించిన నిపుణుల కమిటీ రొయ్యల సాగును మొత్తం నిలుపుదల చేసి, క్షుణ్ణమైన అధ్యయనం చేపట్టి నిబంధనల ప్రకారం, డెల్టా ప్రాంతాల్లో ఉప్పునీటి రొయ్యలు సాగును నిషేధించాలని పేర్కొన్నది. తరువాత మాత్రమే శాస్త్రీయమైన పద్ధతిలో అనుమతులు మంజూరు చేయాలని సిఫారసు చేసింది. దానిని కాదని ఇప్పుడు ఆక్వా చెరువులకు అనుమతి గడువును పెంచడం అంటే ప్రభుత్వమే నిబంధనలను ఉల్లంఘించడంగా భావించాలి.

జివో 32ను తక్షణం ఉపసంహరించాలని, అనుమతి లేని ఆక్వా చెరువులను వెంటనే మూసివేయడానికి జిల్లా కలెక్టర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము. కోస్తా జిల్లాల్లో ప్రజల జీవనానికి విఘాతం కలిగిస్తున్న అక్రమ రొయ్యల సాగును నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి